జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 28 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 6

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు




**ఇల్లందు, అక్టోబర్ 27, ప్రజాజ్యోతి:** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇల్లెందు డీఎస్పీ ఎన్. చంద్రభాను హెచ్చరించారు. సోమవారం ఇల్లెందు పట్టణం కొత్త కాలనీలో చైతన్యం –డ్రగ్స్ పై యుద్ధంలో భాగంగా ఇల్లెందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం సుమారుగా వంద ఇండ్లలో సోదాలు నిర్వహించారు. సరైన పత్రాలు లేకుండా నంబర్ ప్లేట్లు లేని 60 ద్విచక్ర వాహనాలను, 10 ఆటోలను పరిశీలించి పంపారు. ఐదు బైకులు సీజ్ చేశారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ

మిగతా 2 లో...






- వంద శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి
- రాబోయే 2 రోజుల పాటు తుఫాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం
- 2 రోజుల పాటు పంట కోతలు వాయిదా వేసుకోవాలి
- పత్తి, ధాన్యం, మొక్క జొన్న పంటల కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రులు

# అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలి

### రాష్ట్ర మంత్రులు ఉత్తమ్, తుమ్మల

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 27, ప్రజాజ్యోతి:** రాష్ట్రంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాలు, వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, రవాణా శాఖల అధికారులతో పత్తి కొనుగోలు, అకాల వర్షాల కారణంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ తుఫాను వల్ల అకాల వర్షాల నేపథ్యంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు అవసరం మేరకు సమకూర్చాలని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి మాట్లాడుతూ తుఫాను తీవ్రత అధికంగా ఉన్నందున

మిగతా 2 లో...

## ఏసీబీ వలలో చిక్కిన అధికారి

- ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ గ్రామపరిపాలన అధికారి



**ములకలపల్లి, అక్టోబర్ 27, ప్రజాజ్యోతి :** ములకలపల్లి తహశీల్దార్ కార్యాలయంలో మరో అవినీతి జలగ బయటపడింది. ఏసీబీ వచ్చిన ఫిర్యాదుతో ఏసీబీ డిఎస్పీ వైవి రమేష్ ఆధ్వర్యంలో దాడి చేయడంతో పూసుగూడెం గ్రామపరిపాలన అధికారి రూ.15000 లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్గా పట్టుబడిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. డి ఎస్పీ వైవి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం ఉమ్మడి పూసుగూడెం పంచాయితీ వేముకుంట గ్రామం లో గల బాధితుల భూమిని భూ భారతి లో పట్టా చేయడం కోసం ఈ నేల 22 న స్లాట్ బుక్ చేసుకున్నారు. పట్టా చేయటానికి రూ 60 వేల రూపాయల ను పై

మిగతా 2 లో...

## పారదర్శకంగా మద్యం షాపుల డ్రా

- 88 షాపులకు డ్రా తీసిన కలెక్టర్
- అబ్కారీ అధికారి జానయ్య ఆధ్వర్యంలో ఏర్పాట్లు




**కొత్తగూడెం అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** జిల్లాలో నూతన మద్యం దుకాణాల ప్రక్రియ సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సారథ్యంలో విజయవంతంగా ముగిసింది. సెప్టెంబర్ 26వ తేదీ నుంచి మొదలైన ఈ మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణ ఈనెల 23వ తేదీన ముగిసింది. జిల్లాలోని 88 మద్యం దుకాణాలకు 3922 దరఖాస్తులకు గాను రూ.117 కోట్ల 66 లక్షల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో కలెక్టర్ సమక్షంలో జరిగిన లక్కీ డ్రా ప్రక్రియ ద్వారా విజేతలు మద్యం దుకాణాలను దక్కించుకున్నారు. ఉదయం ప్రారంభమైన ఈ ప్రక్రియ మధ్యాహ్నంకి ప్రశాంతంగా ముగిసింది. దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్య సేవలు

మిగతా 2 లో...

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

మట్కా, జూదం, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా చైతన్యం పేరుతో చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా యువత డ్రగ్స్ మహమ్మారికి బానిసలుగా మారకుండా మంచి మార్గంలో నడవాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్ధాల వల్ల కలిగే అనర్ధాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం వెల్ల డించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు, టేకులపల్లి, గుండాల సీఐలు తాటి పాముల సురేశ్, బత్తుల సత్యనారాయణ, ఎల్.రవీందర్, ఎస్ఐలు సూర్య, హసీనా, రాజేందర్, ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారదర్శకంగా మద్యం షాపుల డ్రా





(మొదటి పేజీ తరువాయి...)

మంచినీటి సదుపాయం, మెడికల్ క్యాంప్, ఫైర్ తోపాటు ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దాదాపు 100 మంది బలగంతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఇక జిల్లాలోని పలు (A4) దుకాణాలకు అత్యధికంగా దరఖాస్తులు వచ్చాయి. ఈ లక్కీ డ్రా పద్ధతిలో మద్యం దుకాణాలు దక్కించుకున్న విజేతలు సోమవారం, మంగళవారం మొదటి విడత లైసెన్స్ ఫీజు కట్టే అవకాశం ఇచ్చారు. క్లబ్ నందు ఏర్పాటు చేసిన బ్యాంక్ కౌంటర్ నందు కొంత మంది లైసెన్స్ దారులు సోమవారం ఫీజు చెల్లించారు. డిసెంబర్ ఒకటవ తేదీ నుంచి నూతన మద్యం దుకాణాలు ప్రారంభం కానున్నట్లు జిల్లా అబ్కారీ అధికారి జానయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని అబ్కారీ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో చిక్కిన అధికారి

(మొదటి పేజీ తరువాయి...)

అధికారులకు ఇవ్వాలని చెప్పి పూసుగూడెం గ్రామపరిపాలన అధికారి జిపిఓ శ్రీనివాస్ డిమాండ్ చేయడంతో రూ ముప్పై వేల రూపాయలు ఫోన్ పే రూపంలో, క్యాష్ రూపంలో రూ పదివేల రూపాయలు అదే రోజు బాధితులు చెల్లించారు. మిగిలిన రూ 20 వేల ను ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బాధితులు ఎసిబి ని ఆశ్రయించగా 15 వేల రూపాయలను సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో బాధితుల నుంచి తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందని డిఎస్పీ రమేష్ తెలిపారు. పై అధికారుల పాత్ర పై విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతోందని తెలిపారు. ఎసిబి ని ఆశ్రయిస్తే పనులు జరగవనే అపోహలు అవసరం లేదని, చట్ట ప్రకారం పని చేయించటానికి తమ శాఖ బాధితులకు అండగా ఉంటుందని తెలిపారు.

## అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి...)

అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు, తుఫాను తీవ్రత తగ్గేవరకు హార్వెస్టింగ్ ప్రక్రియ నిలిపి వేయాలని, హార్వెస్టింగ్ చేసిన ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు, పత్తి కొనుగోలు కపాస్ కిసాన్ యాప్ ద్వారా చేయడం జరుగుతుందని, ఈ యాప్ లో కౌలు రైతులు కూడా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల సహాయంతో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం, పత్తి రైతులు తేమ శాతం నిబంధనల ప్రకారం ఉండేలా చూసుకోవాలని, తేమ శాతాన్ని పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుందని తెలిపారు. సరిహద్దు జిల్లాల వారు అప్రమత్తంగా ఉండాలని, బయట రాష్ట్రాల నుండి వచ్చే వరి ధాన్యం, సోయాబీన్, కందులు, పెసలు అక్రమ రవాణా జరగకుండా పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, వర్షాల దృష్ట్యా ధాన్యం అడగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలను కవర్లను అందుబాటులో ఉంచాలని, ధాన్యం తడవకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు ప్రక్రియ కొరకు చర్యలు చేపట్టాలని, కపాస్ కిసాన్ యాప్ లో రైతుల వివరాలు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటిస్తూ పత్తి కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లాలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, సమర్థవంతంగా కొనుగోలు కొనసాగుతున్నదని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కనీస మౌలిక వసతులు, ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్ కవర్లు వంటి సదుపాయాలు అన్ని కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 193 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సి.సి.ఐ ఆధ్వర్యంలో 6 పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. రాబోయే రెండు రోజులపాటు వర్షాలు కొనసాగనున్న నేపథ్యంలో రైతులు హార్వెస్టింగ్ ను తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించి, దీనిపై విస్తృత ప్రచారం చేపడతామని చెప్పారు. అదేవిధంగా అధిక వర్షాల పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎలాంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందని కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ.. రాబోయే రెండు రోజులు పాటు అధిక వర్షాలు ఉన్న నేపథ్యంలో రైతులు హార్వెస్టర్ను తాత్కాలికంగా నిలిపేయాలని సూచించారు దానికి తగినట్టుగా వ్యవసాయ శాఖ సంబంధిత శాఖల అధికారులు రైతులకు సమాచారం చేరే విధంగా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రతి రోజు ధాన్యం సేకరణ వివరాలు, గన్ని బ్యాగులో వివరాలు నివేదికల సమర్పించాలని దాని ద్వారా ఇంకా ఎంత పంట వస్తుందని అంచనా వేయడం కుదురుతుంది అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులను కపాస్ కిసాన్ యాప్ లో రిజిస్టర్ అయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని మార్కెటింగ్ శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పౌర సరఫరాల అధికారి రుక్మిణి, మేనేజర్ త్రినాధ్ బాబు, మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్, రవాణా శాఖ అధికారి వి వెంకటరమణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు లాభదాయకంగా ట్రేడర్స్ కొనుగోలు చేయాలి

**ఇల్లందు, అక్టోబర్ 27, ప్రజాజ్యోతి:** రైతులకు లాభదాయకంగా పంటలను ట్రేడర్స్ కొనుగోలు చేయాలని ఇల్లందు, వైరా ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర వ్యవసాయ, రైతు వెల్ఫేర్ కమిషన్ సభ్యుడు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డిలు అన్నారు. సోమవారం ఇల్లందు వ్యవసాయ మార్కెట్ పరిధిలో గల వ్యవసాయ ఉత్పత్తులు కోనుగోలు చేసే కొనుగోలుదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం అధిక వర్షాల దృష్ట్యా రైతుల క్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. వ్యాపారస్థులు ఉత్పత్తులపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. రైతుల క్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమనిషి పేర్కొన్నారు. రైతు సమస్య పరిష్కారం కోరకు మన ప్రభుత్వం కమిషన్ ఎర్పాటు చేసిందని తెలిపారు. ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కు ఆదాయం చెకూర్చేందుకు కోనుగోలు దారులు సహకరించాలని కోరారు. రైతులకు లబ్ధి చేకూరే విధంగా వ్యాపారం కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు, ఇల్లందు, టేకులపల్లి సొసైటీ చైర్మన్లు మెట్ల కృష్ణ, లక్కినేని సురేందర్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు మాళోత్ బావుసింగ్, భుక్యా అశోక్, కుంజా వసంతరావు, బొల్లి రాజు, భుక్యా శివలాల్, జారె సమ్మక్క, గుగులోత్ గబ్రు, కుంజా వసంతరావు, ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్ నాయక్, వ్యాపారస్థుల అధ్యక్షులు జుకల్ కిషోర్, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.





## దివ్యాంగుల చట్టం 2016 పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



**భద్రాచలం టౌన్, అక్టోబర్ 27(ప్రజాజ్యోతి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం నందు భద్రాద్రి ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో దివ్యాంగుల చట్టం 2016 పోస్టర్ల విడుదల కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ...దివ్యాంగుల చట్టం 2016 92/A ప్రకారం దివ్యాంగులను కించపరిచిన, అవహేళనలుగా మాట్లాడిన, అవయవ లోపాలను ఎగతాళి చేసిన, దివ్యాంగులం గాయపరిచిన కించపరిచిన, అసభ్య పదజాలంతో అవమానపరిచిన, దివ్యాంగుల పరికరాలను ధ్వంసం చేసిన ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష పది వేల రూపాయల నుండి ఐదు లక్షల వరకు నేరం రుజువైతే విధించబడునని ఆయన తెలిపారు. సమాజంలో దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని, దివ్యాంగుల చట్టం 2016 పై అతి త్వరలో సంబంధించిన జిల్లా అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఊటుకూరి సాయిరాం, కార్యదర్శి అన్నం సత్తిబాబు, ఉపాధ్యక్షులు కిస్తా శ్రీనివాస రావు వాల్మీకి, ఎమ్మార్పీఎస్ మాజీ నాయకులు సామాజిక ఉద్యమ నాయకులు అలవాలరాజా పెరియార్, పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, అప్పన్న దాసు బాబు, మద్దెల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మద్యం దుకాణాల డ్రా

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్









**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 27, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతన మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు కోసం నిర్వహించిన డ్రా కార్యక్రమం సోమవారం ప్రశాంతంగా ముగిసింది, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య తదితర అధికారులు పాల్గొనగా డ్రా అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు. అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు లాటరీ విధానంలో డ్రా నిర్వహించామని, ప్రతి దశలోనూ మానవీయ జోక్యం లేకుండా ప్రక్రియను పూర్తిచేశామని తెలిపారు, డ్రా కార్యక్రమం మొత్తం సీసీటీవీ పర్యవేక్షణలో, వీడియో రికార్డింగ్‌తో, ఎల్‌ఈడి స్క్రీన్ ద్వారా ప్రజల సమక్షంలో నియమ నిబంధనల ప్రకారం నిర్వహించడం జరిగిందన్నారు, ఉదయం 11 గంటలకు ప్రారంభమైన డ్రా కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలకు ప్రశాంతంగా ముగిసిందని , జిల్లాలో మొత్తం 3922 దరఖాస్తులు అందగా, 88 దుకాణాల లైసెన్సులు కేటాయించబడ్డాయని కలెక్టర్ వెల్లడించారు. మండలాల వారీగా లైసెన్సుల వివరాలను అధికారికంగా ప్రకటించారు. ఎంపికైన అభ్యర్థులు నిర్దేశిత కాలవ్యవధిలో లైసెన్స్ ఫీజులు చెల్లించి, షాపుల స్థాపనకు సంబంధించిన తదుపరి చర్యలు పూర్తి చేయాలని సూచించారు. మద్యం విక్రయం విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు, సమయాలు, పరిమితులు తప్పనిసరిగా పాటించాలని, వాటిని ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ ప్రధాన లక్ష్యం ఆదాయం సమీకరణతో పాటు మద్యం నియంత్రణలో చట్టబద్ధమైన పద్ధతులను పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనుమతి లేకుండా మద్యం విక్రయించే అక్రమ దుకాణాలు, బెల్ట్ షాపులు, నకిలీ మద్యం తయారీ కేంద్రాలపై ప్రత్యేక దాడులు, సర్వేలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతతో ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెంట్ కరంచంద్ ,సంబంధిత శాఖాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిపిఎస్ తిప్పనపల్లి పాఠశాలలో సమస్యలు పరిష్కారం చేయండి

- ఎమ్మెల్యేను కోరిన ప్రధాన ఉపాధ్యాయుడు వీరన్న



**చంద్రుగొండ అక్టోబర్ 26 ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి తండా జిపిఎస్ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని. ఆదివారం అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇస్లావత్ వీరన్న దమ్మపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు వివరించారు. ముఖ్యంగా పాఠశాలకు ప్రహరీ గోడ, లేకపోవడంతో విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుందని వివరించారు. అలాగే పాఠశాలలో మౌలిక వసతులు గురించి వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పాఠశాలలో ఉన్న సమస్యలను వెంటనే అంచనావేసి తనకు నివేదిక సమర్పించాలని కోరారు. సమస్యను సానుకూలంగా విని వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆల్ ఇండియా బాల్ బాడ్మింటన్ పోటీలకు ఎంపికైన ఎం.జె.పి విద్యార్థి శ్రీహరి



**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 27, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే బి.సి. గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థి ఎం. శ్రీహరి (డిగ్రీ ద్వితీయ సంవత్సరం) ఆల్ ఇండియా బాల్ బాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యాడు అని కళాశాల స్పెషల్ ఆఫీసర్ ఎస్.కె. బురాన్ తెలిపారు. ఈ నెల 24 నుండి 26 వరకు వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీలో నిర్వహించిన ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి, ఆల్ ఇండియా స్థాయి పోటీలకు ఎంపికైన శ్రీహరిని కళాశాలలో ప్రత్యేకంగా సన్మానించారు. క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకుని మున్ముందు మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని స్పెషల్ ఆఫీసర్ ఆకాంక్షించారు. ఎంపికైన విద్యార్థిని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్‌సిఓ సిహెచ్. రాంబాబు, భద్రాద్రి కొత్తగూడెం డిసిఓ బ్యూలా రాణి, కళాశాల ఏటీపీ శ్రీకాంత్, డిప్యూటీ వార్డెన్ మధు, పీడీ డాక్టర్ రఘువరన్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.

## అన్నప్రసాద వితరణ



**చర్ల, అక్టోబర్ 27: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం పాత చర్ల శివాలయం నందు కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది .కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు చేయించుకొని ఈశ్వరుని దర్శించుకొని తదనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకొని ఈశ్వరుని కరుణా కటాక్షాలు పొందడం జరిగినది. ఈ అన్న ప్రసాద వితరణలో మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## ఆదివాసీ యువకుల దాతృత్వం



**చర్ల, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి ):** చర్లలోని వనవాసి పరిషత్ కి చర్ల మండలం దేవరాపల్లి ఆదివాసీ యువకులు కనీస మౌళిక సదుపాయాలు లేని మారుమూల గ్రామాల నుండి వచ్చి విద్యనభ్యసిస్తున్న వారికి తమవంతు సహకారమందించి వారికి వెన్నుదన్నుగా నిలవాలనే ఉద్దేశంతో పాయం కృష్ణమూర్తి, మల్లం రాజుల నేతృత్వంలోని యువకుల బృందం విద్యార్థులకు పాదరక్షలు వితరణ చేసారు . ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వనవాసీ గౌరవ సలహాదారులు బివిఎస్‌ఎల్ నరసింహారావు మాట్లాడుతూ యువకుల ఆదర్శం పలువురికి మార్గదర్శకంగా ఉందన్నారు. కష్టించి పనిచేసిన నగదులో కొంత మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి వారి స్ఫూర్తితో మరింత మంది పేద విద్యార్థుల చదువులకు అండగా నిలవాలని కోరారు. ప్రస్తుత సమాజంలో విద్యకు ఉన్న ప్రాముఖ్యత వెలకట్టలేనిదని అన్నారు. చదువుకున్న వారికే భవిష్యత్ ఉంటుందని, ప్రతి ఒక్కరూ విద్యపై దృష్టి సారించి ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు దాతల నమ్మకాన్ని వమ్ముచేయకుండా కష్టించి చదవాలని విజ్ఞప్తి చేసారు. క్రమ పద్ధతిలో చదివితే భవిష్యత్ బాగుంటుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనంలోకి తీసుకోవాలని కోరారు. వనవాసీ విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరని, ఆ నమ్మకాన్ని నిలబెట్టేలా చదువులలో రాణించి సంస్థతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్టలు తోసుకురావాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వనవాసీ నిలయ కమిటీ అధ్యక్షుడు తాటి పాపారావు, కార్యదర్శి జవ్వాది మురలీకృష్ణ, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, దేవరాపల్లి యూత్ సభ్యులు కల్లూరి నాగరాజు, నూప జగపతి రావు, తెల్లం సురేష్, శాంసన్, పాయం చంటి ఉబ్బా బాలకృష్ణ, వాగె రమేష్, పాయం సన్యాసి, మడకం తిరుపతిరావు పాల్గొన్నారు.

## మావోయిస్టుల స్మారక స్తూపం కూల్చివేత

**చర్ల , అక్టోబర్ 27: (ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లా పిల్లూర్ గ్రామం పర్సేఘడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం పిల్లూర్ అడవులలో మావోయిస్టులు నిర్మించిన మావోయిస్టు స్మారక చిహ్నన్ని భద్రతా బలగాలు కూల్చివేశారు.డి ఆర్ జి /సి ఆర్ పీ యు 214 కోబ్రా 206 ల సంయుక్త ఆపరేషన్ లో నేషనల్ పార్క్ ప్రాంతంలో మావోయిస్టులకు వ్యతిరేకంగా ప్రచారంలో భాగంగా, పిల్లూర్ అడవులలో మావోయిస్టులు నిర్మించిన 20 అడుగుల ఎత్తైన మావోయిస్టు స్మారక చిహ్నన్ని భద్రతా దళాలు కూల్చివేశాయి. మావోయిస్టులపై ప్రభావవంతమైన చర్య కొనసాగుతోంది అని అధికారులు తెలియచేసారు .






## జిల్లా సైన్స్ అధికారిగా సంపత్

- కాకర్ల ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్రం టీచర్ గా విధులు.
- రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి అవార్డుల గ్రహీత.
- ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ పలుమార్లు పాల్గొన్నారు.



**జూలూరుపాడు, అక్టోబర్ 27 ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం కాకర్ల ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్రం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న భూక్య సంపత్ కుమార్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైన్స్ అధికారిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంపత్ కుమార్ ను అభినందించారు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా. వినూత్న పద్ధతులలో టెక్నాలజీని ఉపయోగించుకునే విధంగా చూడాలని సూచించారు. సంపత్ కుమార్ గతంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్లలో భాగస్వాములై పథకాలను కూడా సాధించారు ఈ క్రమంలోనే ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ లో కూడా పలుమార్లు పాల్గొన్నారు. అంతర్ రాష్ట్రాల్లో జరిగే సైన్స్ ఫెస్టివల్ లో కూడా పాల్గొని మన్ననలు పొందారు. ఈ సందర్భంగా సహచర ఉపాధ్యాయులు స్నేహితులు సంపత్ కుమార్ ను అభినందించారు.

## పంచాయతీ కార్మికులకు సీనియర్ న్యాయవాది ఆర్థిక సహాయం



**భద్రాచలం టౌన్, అక్టోబర్ 27(ప్రజాజ్యోతి):** భద్రాచలం గ్రామపంచాయతీ కార్మికులకు సీనియర్ న్యాయవాది ఎం వి రమణారావు వారి కుటుంబ సభ్యులు సోమవారం ఐటిడిఏ పిఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట సమక్షంలో 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు . పంచాయతీ కార్మికులు, విద్యార్థులు,పట్టణ ప్రముఖులు స్వచ్ఛంద సంస్థల సహకారంతో గోదావరి కరకట్ట ప్రాంతంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన పారిశుద్ధ్య కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ రాహుల్ సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట పంచాయితీ శ్రీనివాసరావు తో పాటు సీనియర్ న్యాయవాది రమణ రావు తోపాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమణారావు పంచాయతీ కార్మికులు పడుతున్న కష్టాన్ని చూసి స్వచ్ఛందంగా వారి కుటుంబ సభ్యులు తరపున 50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని పారిశుద్ధ్య కార్మికులకు అందజేశారు. సందర్భంగా పిఓ సబ్ కలెక్టర్ న్యాయవాది రమణారావుని అభినందించారు.

# ఉద్యోగులు విధులను నిజాయితీగా, పారదర్శకముగా నిర్వహించాలని..

- ఘనంగా విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు ...





**కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 27 – ప్రజాజ్యోతి:** సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు ఈ నెల 27 నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు సింగరేణి కంపెనీ వ్యాప్తంగా అన్ని ఏరియాల గనులు, డిపార్ట్మెంట్లు, సింగరేణి సూపర్ బజార్ లు, సింగరేణి విధ్యా సంస్థలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించటం జరుగుతుంది. అందులో భాగంగా తొలిరోజు సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయము లో జిఎం(ఈ&ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు అధ్యక్షతన జరిగిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డైరక్టర్ డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యానారాయణ, విశిష్ట అతిధిగా డైరక్టర్ (ఈ&ఎం) ఎం.తిరుమల రావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "విజిలెన్స్: మన అందరి ఉమ్మడి బాధ్యత " అనే నివాదం ఈ సంవత్సరపు విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ముఖ్యోద్దేశమని, ఈ సంవత్సరం విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల ప్రారంభానికి ముందు నుండే అనగా 18.08.2025 నుండి 17.11.2025 వరకు మూడు నెలల పాటు ప్రచార కార్యక్రమాల నిర్వహించుకుంటున్నామని, అందులో భాగముగా మనం సోమవారం నుండి విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు జరుపుకుంటున్నాం అని తెలిపారు. విజిలెన్స్ విభాగం కూడా సింగరేణి సంస్థలో అంతర్భాగమని, ఇది సంస్థలో శ్రేష్టతని తీసుకురావటానికి కృషి చేస్తుంది అని మనం మన చేసే ప్రతీ పనిలో నీతి నిజాయితీ, పారదర్శకత అవసరం మరియు దాని ద్వారా సంస్థ, రాష్ట్రం మరియు దేశం కూడా అభివృద్ధి చెందుతుని అని అన్నారు. సంస్థ లో అందరూ నిబద్దతతో పని చేయటం ద్వారా సంస్థ భవిష్యత్తు అభివృద్ధిలో భాగస్వామ్యాలు అవుతారు అని తెలిపారు. అవినీతికి వ్యతిరేక ప్రచారం లో భాగముగా జరిగే ఈ విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని సంస్థలోని ఉద్యోగులందరూ నిబంధనల మేరకు పనిచేస్తూ తమ విధులను నిజాయితీగా, పారదర్శకముగా, అంకితభావముతో నిర్వహించాలని, సంస్థలోని ఉద్యోగులు తమ చుట్టు ప్రక్కల జరిగే అవినీతి అక్రమాలపై ఉదాసీన వైఖరి చూపకుండా, సంబంధిత ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకొచ్చి అవినీతి కార్యకలాపాలను ప్రారంభదశలోనే అరికట్టే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం అడిషనల్ మేనేజర్ విజిలెన్స్ ఎస్డి షాకీర్ మొహినుద్దీన్ విజిలెన్స్ ప్రతిజ్ఞను ఉద్యోగులతో చేయించారు. గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, సిఎంఓఏఐ కార్పొరేట్ అధ్యక్షుడు ఎస్.వెంకటా చారి, జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, విజిలెన్స్ ఆఫీసర్లు, అధికారులు, ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

# ఏరియాలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు



**కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 27 – ప్రజాజ్యోతి:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయంలో సోమవారం విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. సంస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, సత్ప్రవర్తన పెంపొందించుట అనే లక్ష్యముతో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా నిర్వహించబడుతున్న విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలలో భాగంగా మన సింగరేణి సంస్థలో అక్టోబర్ 27 నుంచి నవంబర్ 02 వరకు ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అదేవిధంగా మన కొత్తగూడెం ఏరియాలో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏరియా జనరల్ మేనేజర్, ఎం. షాలేం రాజు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగరేణి ఉద్యోగులందరూ నీతి, నిజాయితీ మరియు నిబద్ధతతో పని చేయాలని అన్నారు. సింగరేణిలో ఐటి ఆధారిత సిస్టమ్స్ ద్వారా అవినీతికి తావులేకుండా నిర్మూలించడానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు. అలాగే కొత్తగూడెం ఏరియా లో ప్రతి ఒక్కరూ లాలూచి పడకుండా, కచ్చితమైన నియమ నిబంధనలు పాటిస్తూ అవినీతి నిర్మూలనకు కృషి చేస్తూ సంస్థ పురోగాభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రతీ ఫైల్ ను కూడా అలసత్వంతో ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశిస్తూ కొత్తగూడెం ఏరియాని అవినీతి రహిత ఏరియాగా తీర్చిదిద్దాలని అందుకు అందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రతి సంస్థకు ఉత్పత్తి, లాభాలు, భద్రత, సంక్షేమంతో పాటు సంస్థలో ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శికంగా అవినీతి రహితముగా విధులు నిర్వహించడం అత్యంత ముఖ్యమైన అంశమని అందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. "జాగరూకత : మా భాగస్వామ్య బాధ్యత (విజిలెన్సు: ఔర్ షేర్డ్ రెస్పాన్సిబిలిటీ)" అనునది ఈ సంవత్సర విజిలెన్స్అవగాహన వారోత్సవాల నినాధము అని తెలిపారు. ఈ సందర్భంగా డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు ఉద్యోగులందరిచే అవినీతి నిర్మూలన ప్రతిజ్ఞ చేపించారు. అదే విదముగా కొత్తగూడెం ఏరియా లోని అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్లలో కూడా ఆయా గనుల మేనేజర్లు, అధిపతులు ఉద్యోగులందరిచే అవినీతి నిర్మూలన ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ ప్రతినిధి ఉమాయిన్, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఇతర విబాగల అధిపతులు, అధికారులు, జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారుల పరిస్థితిని మెరుగుపరచాలి

**ఇల్లందు, అక్టోబర్ 27, ప్రజాజ్యోతి:** ఉమ్మడి జిల్లాలోని రహదారుల పరిస్థితిని త్వరితగతిన మెరుగుపరచాలని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు రోడ్ల దుస్థితి పై డిజిటల్ సెల్ఫీ లో భాగంగా సోమవారం ఖమ్మం వెళ్లే రహదారి మధ్యలో పెద్ద పెద్ద గుంతల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలు గోసపడుతున్నారని, వాహనాలపై మూడు శాతం టాక్స్ పెంచిన ప్రభుత్వం రోడ్లను విస్మరించిందని, రోడ్లపై ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు కావస్తున్న రోడ్లమీద తట్టుడు మట్టి పూసిన పాపన్న పోలేదని ఆరోపించారు. గత వారం రోజులుగా నిరసన తెలుపుతున్న పాలకులకు పట్టింపు లేదని, ఇప్పటికైనా రోడ్లను మరమ్మద్దు చేయాలని యెడల పెద్ద ఎత్తున రోడ్లను దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ రంగనాథ్, అబ్దుల్ నబీ, చీమల సత్యనారాయణ, అజ్మీరా భావు సింగ్, జబ్బార్, వసంతరావు, పోశం, లలిత్ కుమార్ పాసి, ఎర్రబెల్లి కృష్ణయ్య, ఉపేందర్, పాలడుగు రాజశేఖర్, సనా రాజేష్, వీరస్వామి, రామ్ లాల్ పాసి, సుందరగిరి శ్రీను, బాబా, సర్దార్ పాషా, మంగీలాల్, మదర్ బి, వంశీ, రమేష్, చిన్నారి, పరికపల్లి రవి, మునిగంటి శివ, ఇమ్రాన్, దామెర్ల శ్రీను, రవి, గడ్డి శ్రీను, కిషన్ పాసి, సర్దార్, యాకయ్య, ముత్తయ్య, శ్రీకాంత్, లవకుశ, బీబీ, నూర్జహాన్, నరసమ్మ, అశోక్, శివ, కిషన్, ప్రసాద్ పాసి, సంతోష్పాసి, వంశీ, భాగ్యమ్మ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యం

- వాటాలు పంపకం మాని రహదారులు మరమ్మత్తులపై దృష్టి పెట్టాలి
- మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



**ములకలపల్లి, అక్టోబర్ 27, ప్రజా జ్యోతి :** ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యం అని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపు మేరకు సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రహదారుల మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి లేదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పోసిన రోడ్లు తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రోడ్డు పోసిన దాఖలాలు లేవని అన్నారు. .గత ప్రభుత్వంలో మంజూరై మొదలుపెట్టిన పనులు సైతం సగంలోనే వదిలేశారని ఆరోపించారు. సహజంగా వర్షాల కారణంగా రోడ్డుపై గుంతలు ఏర్పడుతాయనీ వాటిని పూడ్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదైన్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ ప్రజలకు,ప్రయాణికులకు నరకం చూపిస్తున్నారని అన్నారు. జగన్నాధపురంగ్రామంలో బీఆర్ఎస్ పార్టీ యువకులు ప్రజలు పడుతున్న ఇబ్బందిని చూడలేక సొంత ఖర్చులతో గ్రామం వరకు గుంతలు పూడ్చుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేల పరిస్థితి మరి దారుణంగా ఉందని, గ్రామాల్లో పెళ్ళిళ్ళు, పేరంటా లకు వెళ్లడం తప్ప చేసేది ఏమి లేదని సొంత పార్టీ ఎమ్మెల్యేలు చెప్పుకొనే పరిస్థితి ఉందన్నారు. వాటాలు పంచుకోవడం కొద్దిగా పక్కన పెట్టి వెంటనే నియోజకవర్గ వ్యాప్తంగా గుంతలు పడ్డ రోడ్డులకు మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, నాయకులు తాండ్ర రాంబాబు, కోమరయ్య, పుష్పాల చంద్రరావు, సాయి, ఊ రబెద్ది వెంకన్న, కొండవీటి రాజారావు, శనగపాటి సీతారాములు, పుష్పాల హనుమంతరావు, పాలగని చెన్న కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు మంత్రులు ఉన్న రోడ్లు బాగుపడవా..

- రోడ్లను బాగుచేయాలని పోతురాజు రవి ఆందోళన



**కొత్తగూడెం అక్టోబర్ 27(ప్రజా జ్యోతి ):** ముగ్గురు మంత్రులున్న జిల్లాలో అభివృద్ధి కనపడటం లేదని, జిల్లా కేంద్రం కొత్తగూడెంలో రోడ్లన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయని, ప్రధాన రహదారులను బాగు చేయాలనే సోయి లేకుండా పోయిందని బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పోతురాజు రవి ఏద్దేవా చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఇచ్చిన పిలుపు మేరకు యూత్ కార్యకర్తలతో కొత్తగూడెం ఇల్లందు బైపాస్ రోడ్డు వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ధ్వంసమైన రోడ్లని మరమ్మత్తు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులున్న అభివృద్ధి విషయంలో వెనుకడుగులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జక్కం సందీప్, ఆలీ బేగ్, షారుఖ్, మాలోత్ సాయి, వల్లపు నవీన్, కుంచం హేమంత్ సాయి, అకిల్, రోహిత్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ లో చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమం



**బూర్గంపహాడ్,అక్టోబర్27, (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని సారపాక గాంధీనగర్ లో బూర్గంపహాడ్ మండల ఎస్ఐ మేడ ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం చైతన్యం–డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మేడ ప్రసాద్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ మహమ్మారిన పడకుండా మంచి మార్గంలో నడవాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్దాల వల్ల కలిగే అనర్ధాల గురించి వివరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం వెల్లడించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ దేవ్ సింగ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రారంభమైన నిత్య అన్నదాన కార్యక్రమం



**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 27, ప్రజా జ్యోతి** పాల్వంచలో ప్రసిద్ధిగాంచిన అయ్యప్ప స్వామి దేవస్థానంలో దీక్ష తీసుకున్న అయ్యప్ప స్వాములకు, నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు మాధవన్ నంభూతిరి స్వామి సోమవారం పూజలు జరిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థాన ట్రస్ట్ సభ్యులు , కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక మాసంలో ఎంతో పవిత్రమైన ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ప్రతిరోజు దాదాపు 400 మంది నుండి 600 మందికి పైగా దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ చేస్తున్నట్టుగా తెలిపారు,. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కమిటీ సభ్యులు కొత్వాల శ్రీనివాసరావు, మేడిద సంతోష్ గౌడ్, మిరియాల కమలాకర్, కనగాల రాంబాబు, బెతంశెట్టీ వెంకట్, బోగిని శ్రీను, గుండు రాజు, చారి,నాగేందర్ ,విజయ్,రాము, భూషణం, రమేష్, నరేష్ గౌడ్, ప్రసాద్ అన్నదాన కార్యక్రమ నిర్వాహకులు బి.శ్రీనివాస్ గురుస్వామి పాల్గొన్నారు.

## ఆలయ కరపత్రం చుట్టూ చర్చ – ధర్మకర్త పేరు తొలగింపు వెనుక ఎవరి ఆదేశాలు?





**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 27, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా జరిగే కార్యక్రమాల వివరాలతో ప్రచురించిన కరపత్రం చుట్టూ తీవ్ర చర్చ నడుస్తోంది. ఇందులో ఆలయ పునర్నిర్మాణానికి కృషి చేసిన శాశ్వత ధర్మకర్త మారగాని శ్రీనివాసరావు పేరు లేకపోవడం స్థానిక భక్తులు, ప్రజల్లో ఆవేదన కలిగించింది. గత కొన్నేళ్లుగా ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణ కార్యక్రమాలకు శ్రీనివాసరావు కీలక పాత్ర పోషించిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈసారి ప్రచురించిన కరపత్రంలో ఆయన పేరు మానుకోవడం వివాదానికి దారితీసింది. మీడియా ప్రతినిధులు దీనిపై విచారణ జరిపినప్పుడు, ఆలయ మేనేజర్ పాకాల వెంకటరమణ మాట్లాడుతూ – "ఈ ప్రచురణ విధానం శాసనసభ్యుల ఆదేశాల ప్రకారమే జరిగింది" అని చెప్పడం చర్చనీయాంశమైంది. భక్తులు, స్థానిక ప్రజలు "ఇంత గొప్ప ఆలయ అభివృద్ధిలో రాజకీయాలు ఎందుకు?" అని ప్రశ్నిస్తున్నారు. ప్రజల అభిప్రాయం ప్రకారం ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపక ధర్మకర్తగా ఉన్న మారగాని శ్రీనివాసరావు పేరును తిరిగి కరపత్రంలో ప్రచురించాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, కొంతమంది గ్రామ పెద్దలు ,యువకులు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఉద్యోగాల భర్తీకై డిమాండ్



**బూర్గంపహాడ్,అక్టోబర్ 27(ప్రజా జ్యోతి )** ఐటిసి పిఎస్పిడి సారపాక పరిశ్రమలో ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషను పెట్టి ఇప్పటికే సంవత్సరం గడిచినప్పటికి ఇంకా పెండింగ్ లోనే ఉందని, కాలయాపన చేయకుండా ఉద్యోగాల భర్తీ వెంటనే చేపట్టాలని కోరుతూ జనరల్ మేనేజర్ హెచ్ఆర్ కి ఐఎన్టియుసి మిత్రపక్షాల ఆధ్వర్యంలో మెమొరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఐఎన్టియుసి మిత్రపక్షాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోనే రామారావు, యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు కోసం కార్మికులను మభ్యపెడుతూ ఆనాడు నోటిఫికేషన్ పెట్టి ఇప్పటికీ సంవత్సరం గడిచిపోయినప్పటికీ ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం ఇది ముమ్మాటికి గుర్తింపు సంఘం ఎన్నికల స్టంట్ అని దీనికి వత్తాసు పలుకుతున్న మార్వాడి ముసుగులో ఉన్న కార్పొరేట్ యాజమాన్యం ఇకనైనా సిగ్గు తెచ్చుకుని వెంటనే ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంవత్సరం క్రితం గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో హడావుడిగా నోటిఫికేషను పెట్టారు. తరువాత '8 నెలలకు వ్రాత పరీక్ష నిర్వహించినప్పటికి ఇంతవరకు అర్హత సాధించిన వారి జాబితాను ప్రకటించక పోవడం అనేక అనుమానాలకు దారి తీస్తుందన్నారు. ఇలా చేయడం వల్ల యాజమాన్యంపై ఉన్న నమ్మకం పోతుంది అని అన్నారు. అసలు ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ఉందా! లేదా? లేక ఎన్నికల సమయంలో కేవలం ఒక కార్మిక సంఘానికి లబ్ది చేకూరేటట్లు నోటిఫికేషను పెట్టారా? ఇలా రకరకాల సందేహాలు అన్ని వర్గాల కార్మికుల్లో నెలకొని ఉన్నాయన్నారు. ఇలాంటివి పారిశ్రామిక శాంతికి మరియు సంబంధాలకి మంచిది కాదు. దీనిని ప్రాధాన్య అంశంగా భావించి ఉద్యోగాల భర్తీ ప్రక్రియ వెంటనే చెపట్ట వలసినదిగా కోరుతున్నాము అని అన్నారు. జరిగే పరిణాదూలకు ఓరిగే భాధ్యత వహించవలసిందని యాజమాన్యాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐ యన్ టి యు సి మిత్రపక్షాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.